www.netifocusnews.com
# నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక



గురువారం 29, ఆగస్ట్ 2024 | పేజీలు: 04



# పాలకుర్తి గడ్డ మీద ఝాన్సీ రెడ్డి



- విదేశీ పర్యటన ముగించుకుని పాలకుర్తిలో అడుగుపెట్టిన ఝాన్సీ రెడ్డి
- స్వదేశీగమన శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి ప్రజలు
- ఘన స్వాగతం పలికిన పాలకుర్తి కాంగ్రెస్ నాయకులు
- శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కి భారీగా తరలివచ్చిన జనాలు
- పాలకుర్తి గడ్డ ఝాన్సమ్మ అడ్డ అని హోరెత్తిన నినాదాలు..

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి, (తొర్రూరు)-ఆగస్టు 29:**

అమెరికాలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నిమిత్తమై పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హానుమండ్ల ఝాన్సీ రెడ్డి అమెరికాకు వెళ్లి సీఎం రేవంత్ రెడ్డికి స్వాగత కార్యక్రమాలతో పాటు సమావేశాలు ఏర్పాటు చేసి సీఎం రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేసుకుని విదేశీ పర్యటన ముగించుకుని నేడు స్వదేశానికి విచ్చేయుచున్న సందర్భంగా గురువారం తెల్లవారుజామున శంషాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ విమానాశ్రయంలో మిగతా 2లో..



# మరోసారి శ్రీశైలం డ్యాం 4 గేట్లు ఎత్తివేత



## నిండుకుండలా జలాశయం

- నీటి నిల్వను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్న అధికారులు
- దిగువ ప్రాంతానికి నీటిని తరలింపు..
- తండుపతండాలుగా డ్యాం దృశ్యాలను తిలకిస్తున్న భక్తులు, పర్యాటకులు



**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ ఆగస్టు 28:**

కర్ణాటకలో కురుస్తున్న భారీ వర్షాలకు శ్రీశైలం డ్యాం జలాశయం నిండుకుండల మరోసారి మారడంతో అధికారులు అప్రమత్తంగా ఉంటూ నీటి స్థాయి నిలువ కెపాసిటీని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. గత పది రోజుల క్రితం శ్రీశైలం డ్యాం 10గేట్లు ఎత్తివేసి 15పిట్ల మేర నిరంతరాయంగా 16 రోజులపాటు దిగువ ప్రాంతమైన నాగార్జునసాగర్ నీటిని మిగతా 2లో..





# పాలకుర్తి గడ్డమీద ఝాన్సీ రెడ్డి











(మొదటిపేజీ తరువాయి..)

ఝాన్సీరెడ్డికి పాలకుర్తి ప్రజలు నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చి ఝాన్సీ రెడ్డికి పుష్పగుచ్ఛాలు అందజేస్తూ శాలువాలు కప్పుతో స్వదేశీ గమన శుభాకాంక్షలు తెలియజేశారు , ఈ సందర్భంగా పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలకుర్తి ప్రజలు పాలకుర్తి అడ్డా ఝాన్సమ్మ గడ్డ అని నినాదాలతో హెూరెత్తించారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆనందంతో ఉప్పొంగారు ఈ సందర్భంగా ఫోకస్ టీవీ తో ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ నాకు స్వదేశీ గమన శుభాకాంక్షలు తెలియజేయడానికి శంషాబాద్ విమానాశ్రయం కి విచ్చేసిన మరియు స్వదేశమని శుభాకాంక్షలు తెలియజేసిన పాలకుర్తి ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు హనుమండ్ల తిరుపతిరెడ్డి కాకిరాల హరి ప్రసాద్ పెదగాని సోమయ్య చుంచు సంతోష్ సోమరాజశేఖర్ అచ్చిరెడ్డి మండల నాయకులు వివిధ గ్రామ నాయకులు కార్యకర్తలు పాలకుర్తి ప్రజలు పాల్గొన్నారు.



## మరోసారి శ్రీశైలం డ్యాం 4గేట్లు ఎత్తివేత



(మొదటిపేజీ తరువాయి..)

పంపించడం జరిగింది. బుధవారం ఉ.10గంటలకు 2గేట్లు, మధ్యాహ్నం 12కు 3గేట్లు... సా యంత్రం 6కు నాలుగు గేట్లు ఎత్తి వేయడం జరిగిందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. శ్రీశైలం డ్యాం నీటి నిల్వ 885 ఫీట్లు కాగా, ఎగువన ప్రాంతం నుండి వస్తున్న భారీ వరద నీటికి స్థాయిని మించి ఎక్కువ నీరు ప్రవేశిం చడంతో డ్యామ్ గేట్లు ఎత్తివేయడం జరిగిందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. జూరాల ప్రాజెక్టు నుండి 2,85,000 క్యూసెక్కులు, పంప్ హౌస్ నుండి 25,585 క్యూసెక్కులు, సుంకేసుల నుండి 1368 క్యూసెక్కులు నీరు రావడం తో 3లక్షల 11,953 క్యూసెక్కులు వరద నీరు వస్తుందని తెలిపారు. శ్రీశైలం డ్యామ్‌కు 2లక్షల 14,334 కేసెక్కుల నీరు వచ్చి చేరుతుందన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ పంప్ హౌస్ రైట్ స్వరంగం కు 30,826 క్యూసెక్కులు, తెలంగాణ పంప్ హౌస్ లేఫ్ట్ స్వరంగం కు 37వేల 882 క్యూసెక్కులు, స్పిల్‌వే 1,12,300 క్యూసెక్కులుపోగా, డ్యాము నీటి సామర్థ్యం మించి వరద నీరు రావడం పట్ల దిగువ ప్రాంతమైన నాగార్జునసాగర్కు శ్రీశైలం డ్యాం 4 గేట్లు ద్వారా పైకెత్తి 10 ఫీట్ల ఎత్తు, నీటిని పంపడం జరుగుతుందన్నారు.

### డ్యాం అందాల దృశ్యాలను తిలకించేందుకు భక్తులు, పర్యటకులు తరలివచ్చి తిలకిస్తున్నారు..

గత నెలరోజుల క్రితం శ్రీశైలం డ్యాం 10 గేట్లు ఎత్తి 16 రోజులపాటు నిరుతరాయంగా నాగార్జునసాగర్ కు నీటిని తరలించడంతో రోజుకు వేలాదిగా భక్తులు, పర్యాటకులు రద్దీ అంతా ఇంత కాదు.. మళ్లీ బుధవారం డ్యాం అధికారులు వరద నీరు ఉధృతం కావడం పట్ల శ్రీశైలం డ్యాం సాయంత్రం వరకు 4 గేట్లు ఎత్తివేసి 10 ఫీట్ల మేర ఎత్తులో నీటిని దిగువ ప్రాంతానికి పంపిస్తున్నారు. డ్యాం అందాల దృశ్యాలను భక్తులు, పర్యటకులు తరలివచ్చి డ్యాం దగ్గర సెల్ఫీలు దిగుతూ పండగ వాతావరణం నెల కొంది. యువకులు, చిన్నారులు, స కుటుంబ సమేతంగా డ్యాం దగ్గరికి వచ్చి గంటలపాటు ఆనంద డోలికల్లో మునిగి తేలుతున్నారు. బుధవారం డ్యాం గేట్లు ఎత్తివేయడంతో మళ్లీ ట్రాఫిక్ జామ్ తలెత్తింది. పోలీసులు డ్యాం ప్రాంతంలో కట్టుదిట్టమైన భద్రత చేపట్టారు. ఎక్కడ కూడా ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు నిఘా ఏర్పాటు చేశారు. రాత్రి 9గంటలకి 6 గేట్లు ఎత్తివేసి 10 ఫీట్ల మేర ఎత్తులో నీటిని దిగువ ప్రాంతానికి తరలిస్తున్నామని అధికారులు చెప్పుకొచ్చారు.



## బిఆర్ఎస్ మాటలు నమ్మి రైతులు మోసపోవద్దు

### రాష్ట్ర కాంగ్రెస్ మహిళా ప్రధాన కార్యదర్శి.. చింతల నిర్మలారెడ్డి

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతి, రాష్ట్రంలో రైతులందరికీ రుణమాఫీ జరుగుతుంది. బట్టే బాజ్ బిఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని, దేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత, సీఎం రేవంత్ రెడ్డిది,కాంగ్రెస్ పార్టీ దేనని, కాంగ్రెస్ పార్టీ మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతల నిర్మలారెడ్డి అన్నారు.

## గణేష్ మండపాల నిర్వహకులు పోలీసు అనుమతి తప్పని సరి

### మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్


ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఆగస్టు 28



గణేష్ నవ రాత్రులను దృష్టిలో పెట్టుకుని మహబూబాబాద్ జిల్లా పరిధిలో గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించేందుకుగాను మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ తరపున గణేష్ నవరాత్రి మండపాల నిర్వహకులకు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ %ఖూా% గారు ప్రకటన ద్వారా పలు సూచనలు చేశారు. గణేష్ మండపాల నిర్వహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తప్పని తీసుకోవాల్సి వుంటుందని. ఇందుకోసం ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం. నిమజ్జనం తేదీ, ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్సైట్ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదుచేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి, దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్ లైన్ ద్వారా అనుమతులు జారీచేస్తారని తెలిపారు. గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి. గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలి.షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలి. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలి. వృద్ధులు, చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా తక్కువ శబ్దకాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలి.సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట అడటం, లక్కీ డ్రాలు నిర్వహించడం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి, పోలీసు అధికారులతనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు. మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 100గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి.

# స్త్రీని కించపరిచే ప్రతి అహంకారమూ పైశాచికత్వమే

### -పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షుడు పల్లా కొండలరావు
### - పిల్లల పెంపకంపై పల్లెప్రపంచం ఆధ్వర్యంలో అవగాహన సభ



(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఆగస్టు 28:

మహిళలను చిన్న చూపు చూసే ప్రతి అహంకారమూ పైశాచికత్వమేనని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు.మంగళవారం రాత్రి బోనకల్ మండలం చొప్పకట్లపాలెం గ్రామంలో మహిళలపై పైశాచికత్వంకు నిరసనగా పిల్లల పెంపకం పట్ల తల్లిదండ్రులు, సమాజం బాధ్యతపై అవగాహన సభ నిర్వహించారు. శీలం గౌతమి అధ్యక్షత వహించారు. ప్రభుత్వాలు మాత్రమే ఈ సమస్యను పరిష్కరించలేవని తల్లిదండ్రులు, కుటుంబం, సమాజం లోని ప్రతి ఒక్కరూ ఆడవారిపై వివక్ష చూపే భావజాలాన్ని రూపుమాపేందుకు కృషి చేయాలని కోరారు. మంచిని అభినందించడం మేకాదు, చెడును ప్రశ్నించడం పిల్లలకు గట్టిగా నేర్పాలన్నారు. ఆదర్శ స్కూల్ ప్రిన్సిపాల్ బోడేపూడి కిరణ్ కుమార్ మాట్లాడుతూ మహిళలపై అఘాయిత్యాలకే గాక సమాజంలో అనేక దుర్మార్గాలకు నేరప్రవృత్తి ప్రధాన కారణం అవుతోందని, ఇది పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోందన్నారు. నేరప్రవృత్తిని అరికట్టేందుకు రాజకీయాలకతీతంగా ఐక్యంగా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ యర్రంశెట్టి సుబ్బారావు మాట్లాడుతూ భారత్ లో తప్పు చేసేవారికి రాజకీయ మద్దతు లభించడం కూడా మహిళలపై అఘాయిత్యాలు పెరగడానికి కారణం అవుతుందన్నారు. సిపిఎం నాయకులు కిలారు సురేష్ మాట్లాడుతూ దేశంలో మత విద్వేషం పెంచే ప్రయత్నాలే తప్ప మంచిని పెంచే, దుష్టులను శిక్షించే సంస్కృతి కనుమరుగవుతుండడం మంచిది కాదన్నారు. గ్లోబల్ స్కూల్ టీచర్ దారెల్లి మురళీ కృష్ణ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రజలే ప్రయివేటు పోలీసింగ్ ను ఏర్పాటు చేసుకుని స్త్రీలపై అఘాయిత్యాలు అరికట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆదర్శ స్కూల్ టీచర్ తోటకూర నాగదుర్గ మాట్లాడుతూ నేటి సమాజంలో పిల్లలు మత్తు పదార్థాలకు, వ్యసనాలకు బానిసలు కావడం ఆందోళన కలిగిస్తోందన్నారు. గుత్తా శివశంకర ప్రసాద్ మాట్లాడుతూ అందరూ కలిసి కట్టుగా ఈ సమస్యపై పోరాటం చేయాలన్నారు. కొండేటి అప్పారావు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఈ సమస్యపై రాజకీయ, కుల, మతాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేస్తే ప్రతి పల్లెలో మంచి భావాలను పెంచడం అసాధ్యం కాదన్నారు. సభలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యా వాలంటీర్‌కు డొనేషన్ అందజేసిన దాతలు



### -విద్య చాలా విలువైనది
### -మాజీ జెడ్పీటిసి బానోతు కొండ

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఆగస్టు 28:

బోనకల్ మండల కేంద్రంలోని హైస్కూల్ నందు గత సంవత్సరం బయాలజీ ఉపాధ్యాయులు లేకపోవటం వలన పదవ తరగతి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని హైస్కూల్ చైర్మన్ గుగులోతు నాగేశ్వరరావు దాతలు మాజీ జడ్పిటిసి బానోతు కొండ మరియు సిపిఎం బోనకల్ మండల కమిటీ సభ్యులు తెల్లాకుల శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి బానోతు త్రివేణి అనే విద్యా వాలంటీర్ని పదవ తరగతి విద్యార్థులకు బయాలజీ బోధించుటకు నియమించారు. బుధవారం బోనకల్ హైస్కూల్ ఆవరణలో దాతలు బానోతు కొండ 5000 రూపాయలు, తెల్లాకుల శ్రీనివాస్ 3 వేల రూపాయలు మొత్తం ఎనిమిదివేల రూపాయలను విద్యా వాలంటీ బానోతు త్రివేణికి అందజేశారు.ఈ సందర్భంగా బోనకల్లు మండల మాజీ జెడ్పిటిసి బానోతు కొండ మాట్లాడుతూ.విద్య చాలా విలువైనదని విద్యను పూర్తిస్థాయిలో అభ్యసించిన ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశం ఉంటుందని, పతి విద్యార్థి కష్టపడి చదివి మంచిర్యాంకులు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కొండ కోరారు.ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు గోపీచంద్, ఉపాధ్యాయులు నరసింహారావు, మాజీ వార్డ్ నెంబర్ ఉప్పర శ్రీను పాల్గొన్నారు.



## శ్రీ బోరంచ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహెూత్సవంలో పాల్గొన్న యువనాయకులు

ఫోకస్ న్యూస్ ప్రతినిధి( సదాసిపేట్ రూరల్ ) ఆగస్ట్ : 28

సదాశివపేట మండలము వెంకటాపురం గ్రామము శ్రీమార్కండేయ కాలనీలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీబోరంచ పోచమ్మ తల్లి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజా నిర్వహించారు. ఇందులో భాగంగా గణపతి పూజ, అగ్ని ప్రతిష్ట, ముఖ్యదేవత ఆవాహనం, యంత్ర ప్రతిష్ట, యజ్ఞం, పూర్ణాహుతి తదుపరి తీర్థప్రసాదాలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గంగారం, సిద్దిరాములు, శ్యామ్ రావు, మల్లప్ప, చంద్ర మౌళి, రామ్ చందర్, మనోహర్, సురేష్, హరికృష్ణ, రాము, నర్సింహా, వీరేశం, అరుణ్ కుమార్, సాయన్న, రాజు, ఈశ్వరయ్య, సదానందం, నరేష్, మధు మరియు పిఎంఆర్ యువసేన నాయకులు రాగం అనిల్ , తాలెల్మ రాము, మనోజ్, అఖిల్ , సోమశంకర్ , నర్సింలు మొదలగు వారు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బందికి వైద్య పరీక్షలు

రామగుండం ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఆగస్టు 28



పోలీస్ అధికారులు, సిబ్బందికి వైద్య పరీక్షలు

రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ ఆవరణలో బుధవారం ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. లయన్స్ క్లబ్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ క్యాంపును సీపీ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనరేట్ పరిధిలోని పోలీస్ అధికారులు, సిబ్బందికి అనుభవజ్ఞులైన డాక్టర్లచే కంటి, దంత, ఆర్థోపెడిక్, బీపీ, షుగర్, ఈసీజీ వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సీపీ సూచించారు.

# పటాన్ చెరువు వ్యవస్థాపక పద్మశాలి సంఘం అధ్యక్షులు సీత వైద్యం కిషోర్ రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్ ఘన స్వాగతం

ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి) ఆగస్ట్ 28



జై మార్కండేయ జై పద్మశాలి ఆధ్వర్యంలోనిన్నటి రోజున పటాన్చెరు ట్రై రిసార్ట్స్ లో మన పటాన్చెరు అధ్యక్షులు సీత వైద్యం కిషోర్ నేత ఆధ్వర్యంలో మన తెలంగాణ రాష్ట్ర లో మొట్టమొదటిసారిగా పద్మశాలి ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన మన అన్న వల్లకటి రాజకుమార్ నేత అన్న మన ప్రముఖ వ్యాపారవేత సీత వైద్యం కిషోర్ నేత పటాన్చెరు పద్మశాలి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో మొదటి అభినందన సభ రిసార్ట్స్ లో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘాల 33 జిల్లాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు ట్రెజరర్ కార్యవర్గ సభ్యులు అందరితో కలసి సంగారెడ్డి జిల్లాలో మొదటి అభినందన సభ కు ఆహ్వానించడం జరిగినది ఇట్టి అభినందన సభకు ముఖ్య నాయకులు అందరూ హాజరవ్వడంతో వాళ్ల అందరితో కలసికట్టుగా మన పద్మశాలి పట్టిష్ట రాష్ట్రంలో రాజకీయంగా వ్యాపార అభివృద్ధి పారిశ్రామిక రంగంలో నేతలు చేనేత వర్గ కార్మికులకు యువకులకు చేయూత కావలసినవన్నీ అన్ని రంగాల్లో మొదటి స్థానంలో ఉండాలని కోరికతో అన్ని జిల్లాల వారి అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు వల్లకటి రాజ్ కుమార్ అన్న తో అభినందన సభలో విన్నవించుకోవడం మాట్లాడడం జరిగినది మన దివంగ నేత కొండ లక్ష్మణ్ బాబూజీ అన్న రమ శ్రీనివాస్ నీ తలుచుకుంటూ రాజ్ కుమార్ నన్ను అందరూ దగ్గర ఉండి ఆదరించి బాధ్యత తీసుకొని నన్ను నిలబెట్టి గెలిపించి నడిపించిన పద్మశాలి రాష్ట్ర కుల బాంధవులకు కుటుంబ సభ్యుల అధ్యక్ష కార్యదర్శుల కార్యవర్గ సభ్యుల అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఎల్లవేళల నిరంతరంము కుటుంబ సభ్యుల సేవకుని లాగా ఉండి అను నిత్యం నా ఆలోచన తెలంగాణ రాష్ట్రములో మన పద్మశాలి కుటుంబ సభ్యులందరికీ ఆత్మ గౌరవ సముచిత స్థానం కోసం ఎల్లవేళల మీ సేవకున్నిలా మీతో మీ కుటుంబ సభ్యులగా ఉంటా అని కొని య్యడారు ప్రత్యేకంగా ఈ యొక్క ఎలక్షన్ లో మొదటి నుండి అన్ని వ్యాపారాలు పనులను సైతం పక్కన పెట్టిన వ్యక్తి సంగారెడ్డి జిల్లా నుండి నా వెన్నంటే ఉండి నామినేషన్ తో పాటు నిరంతరం గెలిసే అంతవరకు చంద్రుడికి ఒక నూలు పోగులాగా నా వెన్నంటే ఉండి నన్ను అన్ని విధాలుగా ముందుకు అందరితోపాటు ఉంటూ తీసుకో వెళ్లిన నా సోదరుడు ముఖ్యమైన అనుచరుడు సీత వైద్యం కిషోర్ ప్రత్యేక అభినందనలతో కొనియాడారు మొదటి వ్యక్తి మొదటి అభినందన సభ చేయడం చేసినటువంటి నా వెన్నంటే ఉన్న నా సోదరుడు నాకు ముఖ్య అనుచర వర్గంలో నాకు ముఖ్య అనుచరుడు పటాన్చెరువు అధ్యక్షులు మన సీత వైద్యం కిషోర్ కుటుంబ సభ్యులకి రుణపడి ఉంటూ మరొక్క సారి ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలుపుతూ గౌరవిస్తూ శాలువాతో చప్పట్లతో రాష్ట్ర అధ్యక్షులు వల్లకటి రాజకుమార్ 33 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు అందరూ ఘనంగా సన్మానంతో అభినందించడం ఇట్టి కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గుండు సత్యనారాయణ యూత్ ప్రెసిడెంట్ గదిమల్లె రాజు జానకి రాము పటాన్చెరు పద్మశాలి సంఘం తరపున వైస్ ప్రెసిడెంట్ చీతా జ్ఞానేశ్వర్ జనరల్ సెక్రటరీ వై వెంకటరమణ ట్రెజరర్ సంగమేశ్వర్ గిరి జెంట్ సెక్రటరీ అప్పం శ్రీనివాస్ అతిధులు సీత వైద్యం సత్యం అన్న సత్యనారాయణ సదాశివపేట నుంచి వచ్చిన నక్క నాగరాజు పెండెం శ్రీనివాస్ శ్రీకాంత్ తెలంగాణ జిల్లాల నుంచి వచ్చిన మహిళా అధ్యక్షులు అనురాధ సూర్యనారాయణ వల్లకాటి శ్రీనివాస్ మారుతి సామల వెంకటేశం జనగామ అధ్యక్షులు వేముల బాలరాజు సూర్యాపేట అధ్యక్షులు అప్పం శ్రీనివాస్ కామారెడ్డి అధ్యక్షులు శ్రీ సిరి గాద లక్ష్మీనరసింహ రంగారెడ్డి అధ్యక్షులు మచ్చ సుధాకర్ వికారాబాద్ అధ్యక్షులు పగిడిమర్రి హరి మెదక్ అధ్యక్షులు మేకల జయరాం హనుమకొండ అధ్యక్షులు డాక్టర్ చందా మల్లయ్య కరీంనగర్ అధ్యక్షులు హాడిచల్లర శ్రీనివాస్ జగిత్యాల అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ టిఆర్పిఎస్ కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ మార్తా రమేష్ మరియు ఇట్టి అభినందన సభలో ముఖ్య పాత్రలో మన గంజి శ్రీనివాస్ హైదరాబాద్ హైటెక్ సిటీ అధ్యక్షులు భారీ స్థాయిలో అందరూ వివిధ జిల్లా అధ్యక్ష ఉపాధ్యక్ష ట్రెజరర్ కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు మిత్రులు శ్రేయోభిలాషులు ముఖ్యమైన పద్మశాలి సంఘం నాయకులు అందరూ ట్రై రిసార్ట్స్ లో సీతా వైద్యం కిషోర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొదటి అభినందన సభలో పాల్గొనడం జరిగింది సభ అనంతరం అందరూ సీతా వైద్యం కిషోర్ ఏర్పాటు చేసినటువంటి భోజనాలు తాంబూలాల ఆదిత్యం స్వీకరించడం జరిగింది



## కర్ణ కలర్ ల్యాబ్ ను ప్రారంభించిన జిల్లా అధ్యక్షుడు సుప్పాల శ్రీనివాస్

ఫోకస్ న్యూస్ ప్రతినిధి (సదాశివపేట్) ఆగష్ట్: 28

పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసినహాకర్ణ కలర్ ల్యాబ్ ప్రారంభోత్సవానికి జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల సంఘం అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై కర్ణ కలర్ ల్యాబ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూహానూతన టెక్నాలజీ ఉపయోగించుకొని కస్టమర్లకుహాఅవసరమైన సైజులో ఫోటోలుహాఅందుబాటులో ఉంచి కస్టమర్లను తృప్తిపరిచినప్పుడే మనం ఆర్థిక అభివృద్ధి చెందుతామన్నారు. ఫోటోగ్రఫీ రంగం సముద్రం లాంటిదని. ఎప్పటికప్పుడు అప్డేట్ లో కావాలన్నారు. షాపు ను ఏర్పాటుచేసిన కర్ణ ల్యాబ్హా యాజమానికరుణాకర్ ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంగారెడ్డి ఫోటో సంఘం అధ్యక్షుడు బాలాజీ సతీష్.హాశ్రీనివాస్. నందు. విట్టల్. సిహెచ్ శ్రీనివాస్. తదితర ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు

## గవర్నర్ కు స్వాగతం పలికిన కడియం కావ్య

హనుమకొండ ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఆగస్టు 28



గవర్నర్ కు ఘన స్వాగతం పలికిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య గారు, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి హనుమకొండ పర్యటనలో భాగంగా వరంగల్ చేరుకున్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గారికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు, మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి గారు పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు.

# ప్రభుత్వ బ్యాంకు అధికారుల మధ్య నలిగి పోతున్న రైతన్నలు

### - రైతులకుమద్దతుగా బిజెపి ఆధ్వర్యంలో అమ్రాబాద్ బ్యాంకు ముందు ధర్నా....

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 28:



అమ్రాబాద్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం రోజు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందు ధర్నా చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు మాట్లాడుతూ..... తెలంగాణ ప్రభుత్వం కొంతమంది రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని కానీ బ్యాంకులో మాత్రం రుణమాఫీ అయిన రైతులు బ్యాంకు వద్దకు వచ్చి ఎన్నో రోజులుగా పడి కాపులు కాస్తున్న బ్యాంకు అధికారులు మాత్రం ఆడిట్ జరుగుతుందని బ్యాంకు చుట్టూ తిప్పుకుంటున్నారని రైతులు ఆవేదనతో వెలిబుచ్చడం జరిగిందని తెలిపారు. రైతులకు మద్దతుగా భారతీయ జనతా పార్టీ వారి సమస్యల పట్ల ఎప్పుడు ఉంటుందన్నారు. బ్యాంకు ఉద్యోగస్తులు మాత్రం రైతులను ఇబ్బంది పెడుతున్నారని నాగరాజు మనిపడ్డాడు. ఎంతమంది రైతులకు రుణమాఫీ జరిగిందో వారి లిస్టును బ్యాంకు ముందు ప్రతి ఒక్కరికి తెలిసేలా చేయాలన్నారు. అదేవిధంగా రైతులకు ఎంతమందికి రెన్యువల్ చేస్తారో వారి లిస్ట్ కూడా ఏర్పాటు చేయలన్నారు. మండలంలో ఉన్నటువంటి రైతులందరూ బ్యాంకు వద్దకు రాకుండా ఎవరిది రెన్యువల్ అవుతుందో ఆ రైతులు మాత్రమే బ్యాంకు వద్దకు వస్తారన్నారు. బ్యాంకు అధికారులు రైతుల పట్ల బహిరంగ ప్రకటన చేయాలన్నారు. ప్రభుత్వాలు చెప్తున్నట్లుగా బ్యాంక్ అధికారులు చెవ్పకపోవడం ెం ై త ్ ం ల న ం అయెూవంయూనికి గురి చేసే విధంగా మాట్లా డడం తప్ప నిజాలు మాట్లా డకపోవడం చాలా బాధాకరం అన్నారు. ప్రభు త్వ%శీ%, బ్యాంకు అధికారుల మధ్యన రైతులను బలి చేయకూడదని ఈ సందర్భంగా పేర్కొ న్నాడు. సత్వర మే రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి అమ్రాబాద్ మండల అధ్యక్షులు గోలి రాజు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు నోముల చంద్ర గౌడ్, అమ్రాబాద్ గ్రామ రైతులు నోముల వెంకటయ్య గౌడ్, కంచర్ల అజయ్, గోలి శివ, మాధగోని సతీష్ కుమార్ల తోపాటు అధిక సంఖ్యలో రైతులు, బిజెపి నాయకులు పాల్గొనడం జరిగింది.

## వివాహ వేడుకల్లో పాల్గొన్నఎమ్మెల్యే యశస్విని రెడ్డి

ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఆగస్టు 28



నేడు రాయపర్తి మండలం, మైలారం గ్రామానికి చెందిన, కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు మండల సీనియర్ నాయకులు గౌ ఐ రెడ్డి వనజ ఎల్లారెడ్డి కనిష్ట కుమార్తె దీపిక- ప్రణీత్ రెడ్డి ల వివాహ మహోత్సవ వేడుక వరంగల్ లోని నాని కన్వెన్షన్ హాల్లో జరుగగా, ఈ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన, పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి "హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఈ కార్యక్రమంలోబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు-జాటోత్ హమ్య నాయక్ మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డిమండల సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.